కేయూలో రేడియేషన్ ఎనర్జీపై సదస్సు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : కేయూ భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో 'రేడియేషన్ ఎనర్జీ'పై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, గౌరవఅతిథిగా ఐఏఆర్పీ సెక్రటరీ డాక్టర్ మురళి, సైన్స్ ఫ్యాకల్టీ డీన్ మల్లారెడ్డి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ పద్మజ, కార్యక్రమ కన్వీనర్ మంజుల పాల్గొన్నారు. భౌతికశాస్త్ర విభాగాధిపతి శ్రీలత అధ్యక్షత నిర్వహించిన సదస్సులో మాజీ రిజిస్ట్రార్ వెంకటరామిరెడ్డి, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, యూజీసీ కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ మల్లికార్జునరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగోట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టార్ తనఖా చేయుమకొని, శ్రీ/శ్రీమతి భూక్య శ్రీనివాస్, తండ్రి: దేశ్య @ దేవ్‌సింగ్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర ఆభ్యంతరములు ఉన్నయెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి ఆభ్యంతర-ములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

వరంగల్ జిల్లా రిజిస్ట్రారు, నర్సంపేట సబ్-రిజిస్ట్రారు గారి పరిధిలో, జిల్లా పరిషత్: వరంగల్, మండల పరిషత్: చెన్నారావుపేట, రెవెన్యూ గ్రామం: పాపయ్యపేట, అమృతండ గ్రామపంచాయితి పరిధిలో వార్డు నెం. 4లో ఇంటి నెం. 4-39 గల ఏ.సి.సి. & మంగళూరు గూనకప్పుతోనున్న ఇల్లు మరియు దీనికి చెందిన ఖాళీ స్థలంతో యుక్తంగా మొత్తం విస్తీర్ణం: 293.33 చ.గ.లు పరియగు 245.25 చ.మీ.లు. ఏ.సి.సి. ప్లింత్ ఏరియా 273.56 చ.ఫీ.లు & యం.జి.టి. ప్లింత్ ఏరియా 366.24 చ.ఫీ.లు. సదరు ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరము: భూక్య దేశ్య గారి ఖాళీ స్థలం (గిఫ్ట్ వ్రాయించినవారు), దక్షిణము: రేజావత్ తిరుపతి గారి ఇల్లు, తూర్పు: 12 ఫీట్ల స్వంత దారి & భూక్య శంకర్ గారి ఇల్లు, పడమర: తేజావత్ మోహన్ గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

8 నుంచి పీజీ సెకండియర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : కేయూ పరిధిలో పీజీ సెకండియర్ ఫస్ట్ సెమిస్టర్(రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూవ్‌మెంట్) పరీక్షలు జనవరి 8 నుంచి 20 వరకు జరుగనున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంటీఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంహెచ్ఆర్ఎం కోర్సుల్లో 8, 10, 12, 16, 18, 20 తేదీల్లో జరుగనున్నట్లు పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన బింగి రాజేష్, తండ్రి: రమేష్, నివాసము: ఇ.నెం. 3-14-641/1, కె.యు.సి. రోడ్డు, హనుమాన్ నగర్, హన్మకొండ గారు హన్మకొండలోని నయింనగర్ ప్రాంతంలో గల అపారాజిత రెసిడెన్సీలోని మూడవ అంతస్తులో ఫ్లాటు నెం. C/4, (ఇంటి నెం. 5-11-450 & 451/C4) 1162 చదరపు ఫీట్ల విస్తీర్ణంతో 41 చదరపు గజములు అభిభజ్యపు స్థలంతో పాటుగా ఉన్నటువంటి ఫ్లాటును కొనుగోలు చేయుటకు గాను ఇందు షెడ్యూలు దాఖలా గల ఆస్తిని కొనుగోలు చేయుటకు గాను దున్నల వర, తండ్రి: విజయ భాస్కర్, నివాసం: ఇ.నెం. 5-11-450 & 451/C4 నయింనగర్ హన్మకొండ గారితో విక్రయ అగ్రిమెంట్ ఏర్పరుచుకొని కొంత డబ్బును బయానాగా ఇవ్వనైనది. కావున ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు గాని, క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో ఈ దిగువ అడ్రసుకు వారేయు దినములలో తగిన సాక్షాధారములతో తెలుపగలరు. లేనిచో నా క్లయింటు ఇందు షెడ్యూల్ దాఖలా గల ఆస్తిపై ఎవరికి ఎలాంటి ఆక్షేపణలుగాని, క్లెయిములు గాని, అభ్యంతరములు గాని లేవని భావించి షెడ్యూల్ దాఖలా ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు: హన్మకొండలోని నయింనగర్ ప్రాంతంలో గల అపారాజిత రెసిడెన్సీలోని మూడవ అంతస్తులో ఫ్లాటు నెం. C/4 (ఇ.నెం. 5-11-450 & 451/C4) 1162 చ.ఫీట్ల విస్తీర్ణంతో 41 చ.గ.ల అభిభజ్యపు స్థలంతో పాటుగా ఉన్నటువంటి ఫ్లాటు ఈ దిగువ హద్దులతో గలదు. తూర్పు: ప్యాసిజ్ మరియు టాంక్ లాన్, పడమర: ఓపెన్ టు స్కయ్, ఉత్తరం: ఓపెన్ టు స్కయ్, దక్షిణం: డాక్ట్ మరియు ఫ్లాటు నెం. C3.

ఇట్లు: **పద్మ అరవింద్,** న్యాయవాది,
ఇ.నెం. 8-11-180, పీ.ఎన్.బి. లేన్, జె.పి.యన్. రోడ్, వరంగల్.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **PARKAL Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **GUNIGANTI RAMESH, S/O. MOGILI,** Resident of H.No. 1-4/1, Kaniparthy Village by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

వరంగల్ రూరల్ జిల్లా మండలం పరకాల గ్రామ పంచాయితీ మాధారం, మండల ప్రజా పరిషత్ పరకాల జిల్లా ప్రజా పరిషత్ వరంగల్ రూరల్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, ఉప జిల్లా పరకాల ఏరియాకు చెందిన మా.జే. మాధారం గ్రామ శివారులోని సర్వే నెం. 601/B మిం. విక్రయించిన నివాస ప్లాటు మొత్తం విస్తీర్ణం: 363 చ.గ.లు లేక 303.540 చ.మీటర్లు. హద్దులు: ఉత్తరము: డోనికిన వీరస్వామి గారి ప్లాటు, దక్షిణము: అమ్మినవారి ప్లాటు, తూర్పు: చందుపట్ల శ్రీనివాస్ రెడ్డి గారి ప్లాటు, పడమర: 15-0" వెడల్పు లీయబడిన దారి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన సలుంఖె దట్టత్రి, తండ్రి: ధ్యుండేవ, వయస్సు: 31 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: S.R.R. తోట, వరంగల్ గారు డీకొండ రమేష్, తండ్రి: జనార్దన్, వయస్సు: 28 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: శాంతినగర్, కరీమాబాద్, వరంగల్ గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం భయనగా ఇచ్చియున్నారు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నేటి నుండి ఏడు (7) రోజులలో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడదు. డీకొండ రమేష్ గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తికి సంబంధించిన ఖాళీ స్థలం (1) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 377/2018 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) మరియు (2) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 341/2020 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) ద్వారా ఖరీదు చేసి GWMC పర్మిషన్ పొంది ఇల్లు కట్టినారు.

షెడ్యూలు ఆస్తి: S.R.R. తోట, ఫోర్టు వరంగల్ గ్రామం, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లాలో ఇంటి నెం. 16-1-164/3/2/A/1, సర్వే నెం. 1736/3, మొత్తం విస్తీర్ణం: 150.00 చ.గ.లు గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల రోడ్, పడమర: ఓంప్రకాష్ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: బొమోజు సతీష్ గారి ఇల్లు ఇంటి నెం. 16-1-164/3/2, దక్షిణం: క్రిష్ణ మూర్తి గారి ఖాళీ స్థలం.

గమనిక: ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వనైనది.
తేది: 23-12-2023,
ఇట్లు: **మార్గం అమరేందర్,** అడ్వకేట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి. నగర్, వరంగల్. ఫోన్: 0870-2565904. సెల్: 9493319374.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన దక్షిత సాల్వెంట్ ఎక్షక్లిఒన్సు ప్రైవేటు లిమిటెడ్ వారి తరుపున డైరెక్టర్: చారుమతి నంబూరి చారుమతి, W/o. విశ్వేశ్వర రావు, వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెం. 11-27-54, వాసవి కాలనీ, వరంగల్ గారు హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం, పంతిని గ్రామములోని సర్వే నెం. 423/C, విస్తీర్ణం: 2420.00 చ.గజములు, గల ఖాళీ స్థలమును నా క్లయింటు శ్రీ 1) మహేష్ లలిత దేవి, W/o. లేట్ లింగరావు, & 2) మహేష్ సాయి కిరణ్, S/o. లేట్ లింగ రావు గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 8218/2019, తేది: 12-09-2019, ద్వారా విక్రయం పొందినారు. సదరు ఆస్తి యొక్క ఓరిజినల్ రిజిస్టర్డ్ లింక్ విక్రయ దస్తావేజులు నెం. 1439/2008, 379/2007 & 1012/1990, సబ్ రిజిస్ట్రార్, వర్ధన్నపేట రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు రిజిస్టర్డ్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి.

కావున నా క్లయింటు యొక్క సదరు పై తెలిపిన ఒరిజినల్ రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజుల నెం. 1439/2008, 379/2007 & 1012/1990 గల దస్తావేజులు ఎవరికైన దొరికినచో తక్షణమే ఈ దిగువ అడ్రసులో అందజేయగలరు. సదరు దస్తావేజు ఎవరైనా ఏ విధముగానైన దుర్వినియోగ పరిచినచో నా క్లయింటు తీసుకొనిపోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

ఇట్లు: **మాచెర్ల మేఘనాథ్,** MCA, LL.M న్యాయవాది,
ఇ.నెం. 18-4-4/1, ఉర్సు-చమన్, కరీమాబాద్,
వరంగల్. సెల్: 9704028324.

ఎక్సైజ్‌కాలనీ వేంకటేశ్వరాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషు

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- భక్తులకు ఉత్తర ద్వార దర్శనం
- కిటకిటలాడిన ఆలయాలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 23 : వైకుంఠ ఏకాదశి వేడుకలను శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరికీ ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరస్వామి దేవాలయం, వరంగల్ గోవిందరాజుల ఆలయం, వరంగల్ బట్టలబజార్ వేంకటేశ్వరాలయం, స్టేషన్‌రోడ్డులోని ఆకారపు వారి శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, కాశీబుగ్గలోని శ్రీకాశీవిశ్వేశ్వర, రంగనాథస్వామి ఆలయంతో పాటు రెండు జిల్లాలల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయాలు కిటకిటలాడాయి. కాగా, శ్రీనివాసుడి కృపాకటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ వేడుకున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే, భద్రకాళీ అమ్మవారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతులు దర్శించుకున్నారు. అర్చకులు వారికి ఘనస్వాగతం పలికారు. కాగా, మడికొండ మెట్టుగుట్టపై శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో కూడా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దంపతులు పూజలు చేశారు.

వేయిస్తంభాల ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ

పీవీ సేవలు చిరస్మరణీయం

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా/పరకాల/నర్సంపేటరూరల్ డిసెంబర్ 23 : పీవీ సేవలు చిరస్మరణీయమని మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని జేఎన్ఎస్‌లోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతానికి చెందిన బిడ్డ ప్రధానమంత్రి కావడం గర్వకారణమన్నారు. కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీముద్దీన్, మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు. కాగా, పరకాలలోని అమరధామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్ ఏకు రాజు పాల్గొన్నారు.అలాగే, నర్కంపేట మండలం లక్నేపల్లిలోని పీవీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ నివాళులర్పించారు. పీవీ జ్ఞాపకార్థం లక్నేపల్లిలో మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీ ఉల్లేరావు రజిత, మాజీ ఎంపీటీసీలు పిండి నరేందర్, పరాచికపు శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

30న జాతీయ లోక్ అదాలత్

వరంగల్ లీగల్, డిసెంబర్ 23 :జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు, నర్సంపేట, పరకాలలో ఈ నెల 30న నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోకా రాధాదేవి తెలిపారు. కక్షిదారుల వీలును బట్టి తమ కేసులను ఈ నెల 30లోపు రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్‌కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా న్యాయమూర్తి సత్యేంద్ర, సాయికుమార్, ఆనంద్ మోహన్, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ కబడ్డీ చాంపియన్ మహబూబ్‌నగర్

- బాలికల్లో నల్గొండ జట్టు విజయం
- జేఎన్ఎస్‌లో ముగిసిన పోటీలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : హనుమకొండలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో మహబూబ్‌నగర్ బాలుర జట్టు విజేతగా నిలిచింది. రెండో స్థానంలో నల్లగొండ, మూడోస్థానంలో వరంగల్ జట్టు నిలవగా, బాలికల విభాగంలో నల్లగొండ ప్రథమస్థానం, రెండోస్థానంలో రంగారెడ్డి, మూడోస్థానంలో మహబూబ్‌నగర్ జట్లు నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించడానికి ప్రత్యేకమైన పాలసీని తీసుకువస్తామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమలో డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ నాయక్, డీఈవో అబ్దుల్ హై, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమన్నారాయణ, విజయశ్రీ రజాలి, టీపీసీసీ కార్యదర్శి బిన్ని లక్ష్మణ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని

పీపీకి ఎమ్మెల్యే నివాళి..

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నర్సింహారావు అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. జేఎన్ఎస్‌లోని పీవీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.

మార్కెట్ కార్యదర్శిగా సంగయ్య

కాశీబుగ్గ, డిసెంబర్ 23: ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా క్యారం సంగయ్య నియమితులయ్యారు. ఇక్కడ డిప్యూటేషన్‌పై పని చేస్తున్న బరుపాటి వెంకటేశ్ రాహుల్‌ను సూర్యాపేట మార్కెట్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గ్రీవెన్స్‌కు 23 వినతులు

ఖిలావరంగల్, డిసెంబర్ 23 : వరంగల్ కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌కు 23 దరఖాస్తులు వచ్చాయి. వివిధ సమస్యలపై దివ్యాంగులు ఇచ్చిన దరఖాస్తులను డీడబ్ల్యూవో శారద, డీఆర్డీవో సంపత్ రావు స్వీకరించారు.

విద్యార్థినికి లైంగిక వేధింపులు

- శ్రీచైతన్య కాలేజీ చైర్మన్ బరితెగింపు
- కూతురు వయసు అమ్మాయితో వికృత ప్రవర్తన

నయీంనగర్, డిసెంబర్ 23 : విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ప్రయోజకులను చేయాల్సిన ఓ కాలేజీ చైర్మన్ అదే కాలేజీలో చదువుతున్న ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. కూతురు వయసు ఉన్న అమ్మాయితో వికృతంగా ప్రవర్తించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ భీమారంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థినితో శుక్రవారం అర్ధరాత్రి అదే కాలేజీలో నివాసముంటున్న కళాశాల చైర్మన్ బూర సురేందర్‌గౌడ్ లైంగిక వేధింపులకు గురి చేశాడు. మీ తల్లిదండ్రులు వస్తున్నారని చెప్పి పిలిపించి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. శనివారం ఉదయం విద్యార్థిని తన తల్లిదండ్రులకు సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో కళాశాల చైర్మన్‌పై ఎస్సీ, ఎస్టీ, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా, కామంధుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని కుటుంబసభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల ఎదుట ధర్నా చేశారు.

ర్యాగింగ్ ఘటనలో 83 మందిపై వేటు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : యూలో ర్యాగింగ్‌కు పాల్పడిన 83 మంది విద్యార్థులను హాస్టల్ నుంచి సస్పెండ్ చేశారు. పరిచయాల పేరిట జూనియర్లను సీనియర్ విద్యార్థులు అర్ధరాత్రి హాస్టల్ రూంలోకి పిలిచి వేధించారని జూనియర్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. రైళ్లలో పల్లీలు అమ్ముకునే వారిలా నిటించాలని, పాటలు పాడాలని, నృత్యాలు చేయాలని ర్యాగింగ్ చేసినట్లు వాపోయారు. ఫిర్యాదు మేరకు యాంటీ ర్యాగింగ్ కమిటీ ద్వారా విచారణ జరిపించి వారి నివేదిక మేరకు 83 మందిని వారం రోజుల పాటు హాస్టల్ నుంచి సస్పెండ్ చేసినట్లు వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. కాగా, ఒకేసారి ఇంతమంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం యూనివర్సిటీ చరిత్రలో సంచలనంగా మారింది.

'కిట్స్'లో అలుమ్ని మీట్

హసన్‌పర్తి, డిసెంబర్ 23: కిట్స్ కళాశాలలో అలమ్ని అసోసియేషన్(పూర్వ విద్యార్థుల సంఘం) ఆధ్వర్యంలో శనివారం మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్-1998 రీయూనియన్ సంబురాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు సీ శ్రీధర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థుల కోసం నిర్వహించే శిక్షణ కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కిట్స్ రిజిస్ట్రార్ కోమలరెడ్డి, అలమ్ని అఫైర్స్ ఇన్‌చార్జి శ్రీకాంత్, ప్రొఫెసర్ ఆంజనేయులు, పీఆర్వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

'హుజూరాబాద్‌ను జిల్లా చేయాలి'

భీమదేవరపల్లి, డిసెంబర్ 23 : వంగరలోని పీవీ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎదుట హుజూరాబాద్‌ను జిల్లా చేసి పీవీ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ పీవీ జిల్లా సాధన సమితి నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ భీమోజు సదానందం, నాయకులు పొడిశెట్టి వెంకట్రాజం, రాచర్ల సారయ్య, పులి లత, రజినీ, రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్, రమేశ్ పాల్గొన్నారు.

30న జడ్పీ సర్వసభ్య సమావేశం

హనుమకొండ, డిసెంబర్ 23 : ఈ నెల 30న జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్‌రావు ఒక ప్రటకనలో తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో పాల్గొనాలని కోరారు.

కేయూ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 23 : కాకతీయ యనివర్సిటీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కేయూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మొదటిగేటు వద్ద ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, కేయూ సహాయ కార్యదర్శి స్టాలిన్ రత్నాకర్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

పోచమ్మమైదాన్, డిసెంబర్ 23: గీతా జయంతి మహోత్సవాల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో కంఠస్థ శ్లోకాల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమద్ భగవద్గీతకర్మ సన్యాస యోగం మూడో అధ్యయం నుంచి కంఠస్థ పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశామని కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు.

ఎంజీఎంలో ఫిజీషియన్స్ డే

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 23: ఐఎంఏ వరంగల్ విభాగం, అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ ఫిజీషియన్స్ డే వేడుకలను శనివారం ఎంజీఎం దవాఖానలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ భిక్షపతిరావు పాల్గొని మధుమేహం, రక్తపోటుపై అవగాహన కల్పించారు. అలాగే, వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

గీసుగొండ, డిసెంబర్ 23 : చింతలపల్లి గ్రామ శివారులో పేకాడుతున్న ఆరుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి రూ. 6,910 నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ దేవేందర్, ఎస్సై వెంకన్న తెలిపారు.

క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ

ఐనవోలు/వర్ధన్నపేట/పర్వతగిరి/హసన్‌పర్తి, డిసెంబర్ 23: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులకు శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాలవ్యాప్తంగా ప్రభుత్వం అందించిన కానుకలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఐనవోలు మండలం పున్నేల్ గ్రామంలోని మిషన్ ఇండియా క్యాంపస్‌లో 170 మంది క్రిస్టియన్లకు కానుకలు అందించారు. అనంతరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు.అంతేకాకుండా వర్ధన్నపేట మండలంలోని క్రైస్తవులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వ కానుకలను అందజేశారు. ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డులోని ఐపీసీసీ ఏసు ప్రార్థనా మందిరంలో కానుకలు అందించి క్రిస్టియన్లకు విందు ఏర్పాటు